క్లుప్తంగా

చెవిటమ్మ తల్లికి పూజలు

హిరమండలం: హిరమండలం గ్రామ దేవత చెవిటమ్మ తల్లి జాతరలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి సోమవారం పాల్గొన్నారు. అమ్మవారికి సారిని సమర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మీసాల వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, మాధవరెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉపయోగపడే పనులు చేయాలి

నరసన్నపేట: మండలంలో ఉపాధి పథకం పనులు బాధ్యతగా నిర్వహించాలని రైతులకు ప్రయోజనకరంగా ఉండాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలో 2023-24లో చేపట్టే పనుల జాబితాను ఎమ్మెల్యేకు ఏపీఓ యుగంధర్, సిబ్బంది కలిసి సోమవారం అందజేశారు. ఈ సంవత్సరంలో రూ. 27.56 కోట్లు విలువైన 717 పనులు చేయడానికి ప్రతిపాదనలు చేశామని ఏపీఓ వివరించారు. వేతనదారులకు 7.60 లక్షల పనిదినాలు అవసరం కాగా.. 10.92 లక్షల పనిదినాలు ప్రతిపాదించామన్నారు.

సమాచార హక్కు చట్టం జనరల్ సెక్రటరీగా ప్రత్తిపాటి


ప్రత్తిపాటి ప్రసాద్

సరుబుజ్జిలి: జిల్లా సమాచార హక్కు చట్టం జనరల్ సెక్రటరీగా నందికొండ గ్రామానికి చెందిన జిల్లా మ్యారేజ్ రిజిస్ట్రార్ ప్రత్తిపాటి ప్రసాదరావు నియమితులయ్యారు. ఈ మేరకు సమాచార హక్కుచట్టం రాష్ట్ర అధ్యక్షుడు సుమిత్రానందన్ సోమవారం పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం నుంచి ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రసాద్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

13న పీడీఎస్ బియ్యం వేలం

కొత్తూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఈ నెల 13 తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు మండలంలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన పీడీఎస్ బియ్యాన్ని వేలం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ పి.బాల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఈ ఏడాది జనవరి 11 తేదీన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో పాటు కొత్తూరు సివిల్ సప్లయ్ ఉప తహసీల్దార్‌లు పలుచోట్ల దాడి చేసి 85.50 క్వింటాళ్ల బియ్యం సీజ్ చేశారన్నారు. ఆసక్తి ఉన్నవారు పాటలో పాల్గొనాలని పేర్కొన్నారు. ప్రస్తుతం వేల నిర్వహించనున్న బియ్యం కొత్తూరు ఎంఎల్ఎస్ గొడాంలో నిల్వ చేసినట్లు తెలిపారు.

అవకతవకలపై ఆరా


రికార్డులను పరిశీలిస్తున్న తనిఖీ అధికారి శంకరరావు

మెళియాపుట్టి: కొసమాల పీఏసీఎస్ పరిధిలో అవకతవకలు జరిగాయని వసుంధర గ్రామానికి చెందిన బచ్చు లక్ష్మణరావు ఇటీవల ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. టెక్కలి ఆర్డీఓ కార్యాలయం నుంచి తనిఖీ అధి కారి శంకరరారావు సోమవారం పీఏసీఎస్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. ఫిర్యాదులో పొందుపరచిన అభియోగాల మేరకు కార్యాలయాన్ని సందర్శించామన్నారు. పూర్తి నివేదిక ను పైఅధికారులకు అందజేస్తామని తెలిపారు.

21 మందికి కంటి పరీక్షలు

కొత్తూరు: కొత్తూరులోని విశ్రాంత ఉద్యోగల సంఘం కార్యాలయంలో స్థానిక ఆప్తాలమిక్ ఆఫీసర్ ఇప్పిలి జానకి రామయ్య సోమవారం 21 మంది విశ్రాంత ఉద్యోగలకు కంటి పరీక్షలు నిర్వహించారు. నలుగురికి అంతర కుసుములు ఉన్నట్లు గుర్తించారు. వీరికి శ్రీకాకుళం ప్రభుత్వ ఆస్పత్రిలో మే 8న కంటి ఆపరేషన్లు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. దృష్టి లోపం ఉన్న 10 మందికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేస్తామన్నారు. సాధారణ కంటి జబ్బులు ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు.

'ఉపాధి'తో వలసల నివారణ

కొత్తూరు: ఉపాధి పనులతో వలసలను నివారించవచ్చని కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి అన్నారు. కొత్తూరులో పలువురు రైతులకు సంబంధించిన భూ అభివృద్ధి పనులను సోమవారం ప్రారంభించారు. ఉపాధి పనులను వేతనదారులు వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేస్తే రోజుకు సుమారు రూ. 257 వేతనం వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతీ వేతనదారుడికి పని కల్పించాలన్నారు. ఉపాధి క్షేత్ర స్థాయి సహాయకుడు లోతుగెడ్డ శ్రీనివాసరావు, సాంకేతిక సహాయకులు, వేతనదారులు పాల్గొన్నారు.

అదనపు పరిహారం అందజేయాలి

కొత్తూరు: మండలంలోని వంశధార నిర్వాసితులకు అదనపు పరిహారం అందివ్వాలని జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందనలో కొత్తూరు మండలం పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్ వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం అదనపు పరిహారాలు కొంత మందికే అందజేసిందన్నారు. మెట్టూరు బిట్-3 ఆర్‌ఆర్ కాలనీ గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర రావు స్పందన నిర్వహించారు. నిర్వాసితులకు అదనపు పరిహారాలు అందివ్వాలని సర్పంచ్ కొయిలాపు శ్రీనివాసరావుతోపాటు పలువురు నిర్వాసితులు వినతులు అందజేశారు.

జగనన్నతో రాష్ట్ర భవిష్యత్


జలుమూరు: చల్లవానిపేటలో జగనన్న స్టిక్కర్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


పోలాకి: మబగాంలో జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లు పంపిణీ చేస్తున్న గృహసారథులు

జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి, వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో కలిసి సోమవారం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గూర్చి వివరించారు. పథకాల అమలపై ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు. ప్రజల అనుమతితో ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అతికించారు. ఈ నాలుగేళ్ల కాలంలో సీఎం జగనన్న పాలన చూసి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతీఒక్కరి గుండెల్లో సీఎం జగన్‌కు సుస్థిర స్థానం ఉందన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


కొత్తూరు: గొట్టిపల్లి గిరిజన గ్రామంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి


ఎల్.ఎన్.పేట: తురకపేటలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


సారవకోట: అవలింగిలో జగనన్నే మన భవిషత్ కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


సరుబుజ్జిలి: కూనజమ్మన్నపేటలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


ఆమదాలవలస రూరల్: సంక్షేమ పథకాలను వివరిస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు


పొందూరు: తోలాపిలో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అంటిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


నరసన్నపేట: మారుతీనగర్‌లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

- ఇంటి వద్దకే పాలనను తీసుకువచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి
- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్


బూర్జ: పి.రామన్నపేటలో వృద్ధురాలికి అభివాదం చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

బూర్జ:

ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని పాలవలస పంచాయతీ పి.రామన్నపేటలో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్పీకర్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించి లబ్ధిదారులకు కరపత్రాలు అందజేశారు. ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతా లకే జమ చేస్తున్నామన్నారు. తన దృష్టికి తీసుకువచ్చిన స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్య క్షుడు ఖండాపు గోవిందరావు, వైస్‌ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకట్రావు, స్థానిక సర్పంచ్ జల్లు అంబుజాక్షి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి

జలుమూరు: రాష్ట్ర అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలకాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ కోరారు. కొమనాపల్లి, కత్తెరివానిపేట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అమలును వివరించారు. రైతులకు మద్దతు ధర, సకాలంలో విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామన్నారు. గ్రామంలో డ్రైనేజీ, శ్మశాన వాటికకు రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు మెండ కృష్ణ, కరణం గణపతి విన్నవించారు. సచివాలయ నిధులతో పనులు చేయించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఎంపీపీ వాన గోపి, సర్పంచ్ కనుసు సీతారాం, ఎంపీటీసీ కరణం పార్వతి, అల్లాడ సొసైటీ అధ్యక్షుడు ముసలినాయుడు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, మండల సలహాదారు పైడి విఠలరావు, పార్టీ సీనియర్ నాయకుడు బుక్కా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.


జలుమూరు: కత్తెరివానిపేటలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

మంత్రి అమర్‌నాథ్‌కు ఘన స్వాగతం


మంత్రి అమరనాథ్‌కు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, డీసీసీబీ చైర్మన్

నరసన్నపేట: పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ జిల్లాకు మొదటిసారిగా సోమవారం రావడంతో నరసన్నపేట మండలం జమ్ము వద్ద వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. పార్టీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వర రావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు తదితరులు మంత్రిని సత్కరించారు. సంతబొమ్మాళి మండలంలోని భావనపాడు పోర్టు నిర్మాణం కోసం మూలపేట వద్ద సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 19న శంకుస్థాపన చేయనుండగా.. ఆ స్థలాన్ని పరిశీలించేందుకు మంత్రి అమర్‌నాథ్ వచ్చారు. పార్టీ నాయకులు రాజాపు అప్పన్న, సతివాడ రామినాయుడు, బగ్గు రమణయ్య, బొబ్బాది ఈశ్వరరావు, తోట భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: రహదారులు, తాగునీరు, తదితర మౌలిక వసతులతో గ్రామాలు త్వరితిగతిన అభివృద్ధి చెందుతాయని నరస్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. కొమనాపల్లి నుంచి కత్తెరవానిపేట, బొడ్డపాడు గ్రామాలను కలుపుతూ రూ.70 లక్షలతో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డు సోమవారం ప్రారంభించారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లగా సీఎం జగన్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఎంపీపీ వాన గోపి, సర్పంచ్ కనుసు సీతమ్మ, ఎంపీటీసీ పార్వతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కనుసు సీతారాం, అల్లాడ సొసైటీ అధ్యక్షుడు పి.ముసలినాయుడు, పార్టీ సీనియర్ నాయకులు బుక్కా లక్ష్మణరావు, పీఆర్ ప్రాజెక్టు డీఈ ఎస్.వెంకటరావు, సర్పంచ్‌లు సతీష్ కుమార్, మెండ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

చలివేంద్రాలు ప్రారంభం


సరుబుజ్జిలి: బురిడివలసలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


పాతపట్నం: బస్‌స్టాండ్ వద్ద చలివేంద్రం ప్రారంభిస్తున్న ఈఓ కుర్మారావు

సరుబుజ్జిలి: షళంత్రి గ్రామ పంచాయతీ పరిధిలోని బురిడివలస జంక్షన్లో చలివేంద్రాన్ని వైఎస్సార్‌సీపీ నాయకుడు అదపాక గౌరినాయుడు సోమవారం ప్రారంభించారు. సర్పంచ్ బత్తిని వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి దివ్య, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాతపట్నం: పాతపట్నం పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న బస్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పంచాయతీ ఈఓ కె.కూర్మారావు సోమవారం ప్రారంభించారు. ప్రయాణికులకు తాగునీరు ఉపయోగపడుతుందన్నారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సారవకోట: మండలంలోని అలుదు గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రం ప్రారంభించారు. కొత్తూరు గ్రామానికి చెందిన జోగారావు సహకారంతో జాతీయ రహదారి 326-ఎకు ఆనుకుని చలివేంద్రం ఏర్పాటు చేశారు.


సారవకోట: చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

జగనన్న విద్యా కానుకల పంపిణీ బాధ్యతగా చేపట్టాలి

పొందూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల కు నిర్వహిస్తున్న జగనన్న విద్యాకానుక పథకం-4 కిట్లు స్వీకరించడం నుంచి పంపిణీ వరకు మండల విద్యాశాఖాధికారి, ఎమ్మార్సీ సిబ్బంది, సీఆర్‌పీలు అందరికీ బాధ్యత ఉందని విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్, ఎస్ఎస్ఏ పరీక్షల జిల్లా పరిశీలకులు, జేవీకే-4 పరిశీలకులు బి.విజయభాస్కర్ చెప్పారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జేవీకే-4పై సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది మే 31 లో గా మండల స్టాక్ పాయింట్లకు జేవీకేకు సంబంధించిన అన్ని వస్తువులు చేరుకుంటాయన్నారు. ఈ కిట్లు పంపిణీకి సంబంధించి కమిటీ చైర్మన్‌గా ఎంఈఓ, స్టాక్‌పాయింట్ ఉన్న స్కూల్ హెచ్‌ఎంలు కన్వీనర్లగా, మిగిలిన సిబ్బంది ఉంటారని చెప్పారు. స్టాక్ నాణ్యతను పరిశీలించే బాధ్యత ఏపీఎం, మండల ఇంజినీరింగ్ అధికారులదని చెప్పారు. డీఈవో పగడాలమ్మ, ఎంఈఓ పీవీ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రం తనిఖీ

ఆమదాలవలస: ఆమదాలవలసలోని అశోక పబ్లిక్ స్కూల్‌లో జరుగుతున్న పదో తరగతి పరీక్షలను సోమవారం పదో తరగతి పరీక్షల రాష్ట్ర పరిశీలకుడు విజయభాస్కర్ పరిశీలించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. జిల్లా పరీక్షల విభాగం అధికారి గెడ్డాపు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సిటింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశారు. డీఈఓ పగడాలమ్మ ఉన్నారు.

వంతెన నిర్మాణ పనులు పరిశీలన

పాతపట్నం: మండలంలోని కాగువాడ-రొమదల గ్రామాల మధ్య మహేంద్ర తనయ నదిపై నిర్మిస్తున్న వంతెన (బ్రిడ్జి) పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అధికారులను ఆదేశించారు.రూ.6.95 కోట్లతో చేపడుతున్న పనులను డీఈఈ రాధాకుమారితో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వంతెన నిర్మాణ పనులు ఈ ఏడాది లోగా పూర్తవుతాయన్నారు. ఈ వంతెన 36 గ్రామాలకు ఉపయోగపడుతుందన్నారు. కాగువాడ, బూరగాం, కొరసవాడ, రొమదల, రొంపివలస గ్రామాల రైతులు వ్యవసాయ పనుల కోసం వంతన దాటాల్సిన పని ఉండదన్నారు. మండల కేంద్రమైన పాతపట్నం దగ్గరవుతుందన్నారు. వంతన నిర్మాణానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి, నిధులు మంజూరు చేశారన్నారు. పార్టీ నాయకులు జి.అప్పన్న, మంచు చంద్రయ్య, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు కె.అర్జునుడు, ఎం.తాతయ్య, ఎంపీటీసీ అమర ఉష, సర్పంచ్ నల్లి జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


వంతన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

తెంబూరులో హోమియో వైద్య శిబిరం

పాతపట్నం: మండలంలోని తెంబూరు గ్రామంలో ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ హోమియో వైద్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యురాలు ఎస్.ఉమాగౌరి 79 మంది చిన్నారులకు సన్ స్ట్రోక్ ప్రివెంటివ్ హోమియో మాత్రలు వేశారు. వైద్య శిబిరాన్ని సర్పంచ్ బెనియా వెంకటరమణ ప్రారంభించారు. ఆస్పత్రి సిబ్బంది దివ్య రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మాత్రలు వేస్తున్న వైద్యురాలు ఉమాగౌరి

గర్భిణులకు వైద్య పరీక్షలు


ఎల్.ఎన్.పేట: పులిహోరా ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న భగవాన్ సత్యసాయి సభ్యులు


ఆమదాలవలస: భోజనాలు అందజేస్తున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు, వైద్య సిబ్బంది

ఎల్.ఎన్.పేట: మండలంలోని లక్ష్మీనర్సుపేట ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 60 మంది గర్భిణులకు డాక్టర్ ఎస్.సునీత సోమవారం వైద్య సేవలు అందించారు. గర్భిణులకు భగవాన్ సత్యసాయి సేవా సంస్థ, భజన మండలి కన్వీనర్ ఎ.నారాయణరావు పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. దాత టి.సింహాచలం, సత్యసాయి సేవా సంస్థల సభ్యులు వూన్న పకీరు, శేషగిరి, రామప్పుడు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఆమదాలవలస: పట్టణంలోని మోనింగివారి వీధిలో గల పట్టణ ఆరోగ్య కేంద్రంలో సోమవారం 60 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పట్టణంలో 6 సచివాలయాల పరిధిలో గల గర్భిణులు, సహాయకులకు మెట్టక్కివలసలోని భగవాన్ సత్యసాయి సేవాసమితి కన్వీనర్ కామావధానులు ఆధ్వర్యంలో పౌష్టికాహారాన్ని అందజేశారు. డాక్టర్ పి.తాతయ్యులు, వైద్య సిబ్బంది చింతాడ వరుణ్‌కుమార్, ఫల్గుణరావు, జ్యోతి, ఉపేంద్ర, బి, విశ్వనాథం, ప్రహ్లాదరావు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం

నరసన్నపేట: జిల్లాలో ఉన్న కుష్టు, హెచ్‌ఐవీ, ఫైలేరియా రోగులకు మెరుగైన వైద్యంతోపాటు అవసరమైన మందులు, ఇతర సహాయ సహకారాలు అందించేందుకు వైద్య శాఖ సిద్ధంగా ఉందని అదనపు డీఎంహెచ్‌ఓ ఎస్.అనురాధ అన్నారు. స్థానిక వీరన్నాయుడు కాలనీలో బ్రైట్ ఫ్యూచర్ డవలప్‌మెంట్ ట్రస్టు ఆధ్వర్యంలో రోగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమ్యూనిటీ భవనాన్ని సోమవారం ప్రారంభించారు. ఇన్‌పేషెంట్ వార్డును పరిశీలించారు. గ్రేడ్-2 కుష్టు రోగులకు పోషకాహారం నిమిత్తం రెండు కేజీల బియ్యం, గోధుమ పిండి, రాగి పిండి, బెల్లం, శనగలతో కూడిన కిట్‌ను, దుస్తులు, స్టీల్ ప్లేట్లను దాతలు వితరణ చేయగా.. వాటిని పంపిణీ చేశారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాపారావు, వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వార్డులో 12 బెడ్లు వేశామన్నారు. ఇన్‌పేషెంట్‌గా ఉన్న వారికి ఉచిత భోజనం కల్పిస్తామన్నారు. డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాన సురేష్, వార్డు సభ్యుడు బీఎల్ శర్మ, వైఎస్సార్‌సీపీ నాయకుడు నేతింటి సింహాచలం, గుప్పెడిపేట పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.


నరసన్నపేట: వార్డును పరిశీలిస్తున్న అదనపు డీఎంహెచ్‌ఓ అనురాధ

పీహెచ్‌సీలో ప్రసవాలు పెంచండి

పోలాకి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా అడిషనల్ డీఎంహెచ్‌ఓ అనురాధ సూచించారు. ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం పోలాకి పీహెచ్‌సీని సందర్శించారు. పీహెచ్‌సీలో ప్రసవాలు జరపకుండా నరసన్నపేట సీహెచ్‌సీకి రిఫర్ చేయటం పట్ల ఆమె వైద్యాధికారి శ్రీనాథ్‌కు వివరణ అడిగినట్లు సమాచారం. వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిపై సిబ్బందిని ప్రశ్నించారు. ఈఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.